విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

సబ్ కలెక్టర్ ఆకస్మిక పర్యటన

- విధుల్లో నిర్లక్ష్యం చేసిన వారిపై ఝుళిపించిన కొరడా
- ముగ్గురు వాలంటీర్లు విధుల నుంచి తొలగింపు
- ఇద్దరు సచివాలయం సిబ్బంది సస్పెండ్

విశాలాంధ్ర -వరికుంటపాడు: మండలంలోని తోటల చెరువుపల్లి సచివాలయం పరిధిలోని మహమదాపురం, గొల్లపల్లి ,తోటల చెరువుపల్లి గ్రామాలలో జగనన్న సురక్ష సర్వే కార్యక్రమంలో మండల తహశీల్దార్, ఎంపీడీవో టీం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డివిజన్ సబ్ కలెక్టర్ శోభిక పాల్గొన్నారు.అనంతరం ఆమె మండల తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీవో విజయభాస్కర్ నేతృత్వంలోని బృందం తో కలిసి ఇంటింటా సర్వే నిర్వహించారు. అనంతరం స్థానిక సచివాలయ సిబ్బందితో పలు విషయాలు చర్చించారు. అనంతరం వారికి పలు సూచనలు స్థానిక అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తీవ్రంగా మందలించారు. అంతే కాకుండా వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ భవనంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సచివాలయ సిబ్బంది,పంచాయతీ సెక్రటరీలు, వెటర్నరీ అసిస్టెంట్లు వాలంటీర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, పోలీస్ శాఖ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారితో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహించాల్సిన విధివిధానాలు తెలియజేశారు. స్థానిక సచివాలయ సిబ్బంది గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అందుతున్న పథకాలు తదితర వివరాలు సేకరించి వారికి జగనన్న సురక్ష కార్యక్రమంలో పొందుపరిచి భవిష్యత్తులో పథకాలు వచ్చే విధంగా వివరాలన్నీ నమోదు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా తోటల చెరువుపల్లి సచివాలయ పరిధిలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ముగ్గురు వాలంటీర్లను విధుల నుంచి తప్పించారు. ఒక సచివాలయ కార్యదర్శిని, పశుసంవర్ధక శాఖ సహాయ కున్ని సస్పెండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అంతేకాకుండా గ్రామాల్లోని పలు ఇళ్లలో స్థానిక ప్రజలు లేకపోవడంతో ఆ ఇల్లు జగనన్న సురక్ష లో పొందు పరచక పోవడంతో స్థానిక సిబ్బందికి కచ్చితంగా ఆ ఇంటి ఫోటోలు తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ప్రతి ఇంటింటికి సర్వే ఖచ్చితంగా నిర్వహించాలని అన్ని వివరాలు యాప్ లో పొందు పరచాలని సూచనలు సలహాలు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష సర్వే సందర్భంగా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చేయడమే ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ప్రజలు అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారు జగనన్న సురక్ష కార్యక్రమంలో నమోదు చేసుకోవడం వలన భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తుందని అన్నారు. అంతేకాకుండా జగనన్న సురక్ష సందర్భంగా ప్రభుత్వం ఉచితంగా 12 రకాల సేవలు అందిస్తుందని తెలిపారు. బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, క్యాష్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్ ,ఆధార్ లింకింగ్, సీసీఆర్ సి కార్డ్స్ (కౌలు రైతు కార్డ్స్) ముటేషన్ ఫర్ ల్యాండ్ రికార్డ్, న్యూ రేషన్ కార్డ్స్, ఫ్యామిలీ మ్యాపింగ్ ఫర్ రైస్ కార్డ్స్, మ్యారేజ్ సర్టిఫికెట్ తదితరు సేవలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఉచితంగా సచివాలయాల ద్వారా ప్రజలకు నేరుగా అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సయ్యద్ ఇక్బాల్ , ఎంపీడీవో విజయభాస్కర్ మరియు మండల ఇతర శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది గృహసారథులు వాలంటీర్లు పంచాయతీ సెక్రటరీలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ముస్లిం సోదరులందరికీ బక్రీద్ శుభాకాంక్షలు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలోని ముస్లిం సోదరులందరికీ కలెక్టర్ ఎం హరి నారా యణన్ బక్రీద్ శుభా కాంక్షలు తెలిపారు. జిల్లా లోని ముస్లింలం దరూ భక్తి శ్రద్ధలతో ఆనందంగా ఈ పండగ జరు పు కోవాలని, ప్రతి ఒక్కరిపై ఆ అల్లా ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షిం చారు. ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్: మేయర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ ముస్లిం సోదర, సోదరీమణులకు ఈద్ ఉల్ అధా (బక్రీద్)పండుగ శుభాకాంక్షలను బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. "దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ.. ఈ పండుగ జరుపుకొంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో నగర ప్రజలంతా ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదర భావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుంద న్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని మేయర్ అభిలషించారు.

ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు: ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాజ్యసభ సభ్యులు, జిల్లా వైసీపీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముస్లిం సోదరులందరికి బక్రీదు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగాలకు ప్రతీక అయిన ఈద్ అల్ అదా (బక్రీద్) పండుగను ముస్లీం సోదరులందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమస్యలకు భయపడకుండా దేవుని పై విశ్వాసం నుంచి సన్మార్గంలో జీవించాలని ఈద్ అల్ అదా తెలియజేస్తుందని, తమకు ఉన్నదాంట్లో నుంచి ఇతరులకు కొంచెం పంచి పెట్టే దాతృత్వ స్ఫూర్తిని బక్రీద్ కలుగజేస్తుం దన్నారు. రాష్ట్రంలోని ముస్లిం లందరూ ఈ పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని, రాష్ట్ర ప్రజలపై ఆ అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

ముస్లిం సోదరులందరికి బక్రీద్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ ,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ముస్లిం సోదరులందరికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగాలకు ప్రతీక అయిన ఈద్ అల్ అదా (బక్రీద్) పండుగను ముస్లీం సోదరులందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమస్యలకు భయ పడకుండా దేవుని పై విశ్వాసం నుంచి సన్మార్గంలో జీవించాలని ఈద్ అల్ అదా తెలియ జేస్తుందని, తమకుఉన్న దాంట్లో నుంచి ఇతరులకు కొంచెం పంచి పెట్టే దాతృత్వ స్ఫూర్తిని బక్రీద్‌లుగా చేస్తుందన్నారు. రాష్ట్రంలోని ముస్లింలందరూ ఈ పండుగను సంతోషంగా నిర్వహించు కోవాలని, రాష్ట్ర ప్రజలపై ఆ అల్లా ఆశీస్సులు మెండుగా ఉండా లని ఆయన ఆకాంక్షించారు.

ఒంగోలు జడ్‌పి సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఒంగోలు జడ్‌పి సర్వసభ్య సమావేశానికి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బుధవారం హాజర య్యారు. ఈ సందర్భంగా తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నేడు నాలుగో విడత అమ్మఒడి పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా కానుక ద్వారా స్కూళ్లు తెరిచిన వెంటనే విద్యార్థులకు నాణ్యమైన యూనిఫామ్, బూట్లు, బెల్ట్, బ్యాగులు, టెక్స్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ చేయడంతో తల్లి దండ్రులు వారి పిల్లలను రెట్టింపు ఉత్సాహంతో పాఠశాలలకు పంపుతున్నారన్నారు. ముఖ్యంగా నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో వసతులు, అదనపు తరగతి గదు లు అందుబాటులోకి వచ్చి విద్యార్థులు మెరుగైన విద్యా ప్రమాణాలతో విద్యను అందుకుంటున్నారని తెలిపారు. ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థకు అధిక ప్రాధాన్యత నిచ్చి మెరుగైన విద్యా విధానానికి బాటలు వేస్తున్నారని తెలిపారు.

నలంద టాలెంట్ స్కూల్ లో ప్రీ బక్రీద్ సంబరాలు

విశాలాంధ్ర - కావలి: స్థానిక గొల్లముడి వారి వీధిలోని నలంద టాలెంట్ స్కూల్ లో ప్రీ బక్రీద్ పండుగ సంబరాలు బుధవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఎండీ. మజహర్ మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక అయిన ఈ బక్రీద్ పండుగ గురించి, దాని విశిష్టత గురించి పిల్లలకు తెలియచేశారు. పాఠశాల డైరెక్టర్స్ ఎండీ. వసీం, ఎండీ. ఫహీం పిల్లలకి బక్రీద్ పండుగ శుభాకాంక్షలను తెలియచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఎంతో ఆనందంగా పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ షేక్ మెహర్ తాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాల్లో మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ కొత్త సత్రం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నక్క రమణయ్య ఇటీవల యాక్సిడెంట్ కారణంగా కాలు దెబ్బతిని ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు బుధవారం వారి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, పార్టీ ముఖ్య నాయకులు సోమయ్యగారి రమణ, మస్తాన్, వాయిల కనకయ్య, కృష్ణారెడ్డి, వినోద్, శ్రీను, తిరుపతి వెంకయ్య, శ్రీకాంత్, ఇంద్ర, సుబ్బు, తదితర గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ శ్రీరామపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కొండూరు మురళి తండ్రి ఉత్తరక్రియల కార్యక్రమంలో సుబ్బానాయుడు పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, పార్టీ ముఖ్య నాయకులు సోమయ్యగారి రమణ, వాయిల మస్తాన్, వాయిల కనకయ్య, వనామి తిరుపతి, తిరుపతి వెంకయ్య, సుబ్బు, గోపి తదితర గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "భవిష్యత్తుకు గ్యారెంటీ - చైతన్య రథయాత్ర" కార్యక్రమంలో జిల్లా టిడిపి అతిరథ మహా రథులతో కలిసి కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొని సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. సైదాపురం మండలం కృష్ణారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ శ్రీధర్ నాయుడు మామ సత్యం నాయుడు ఉత్తరక్రి యల కార్యక్రమంలో సుబ్బా నాయుడు పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

టెన్త్ ఫస్ట్ విద్యార్థికి అన్నమాల రూ.10 వేలు చేయూత

విశాలాంధ్ర-మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలు హైస్కూల్లో జగనన్న ఆణి ముత్యాలు బుధవారం నిర్వహిం చారు. ఈ సందర్భం గా పాఠశాలలో 10వ తరగతిలో మొదటి స్థానం సంపాదించిన తరుణ్‌కు మూడు వేల రూపాయలు ప్రశంసా పత్రం జడ్పిటిసి అనితమ్మ అందించారు. ద్వితీయ స్థానం సంపాదించిన జాహ్నవి తిక్కవరపు వెంకట రమణారెడ్డి ప్రశంసాపత్రం అందించారు. తృతీయ బహుమతి హరీష కు వెయ్యి రూపాయలు ప్రశంసా పత్రం సర్పంచ్ కంచి పద్మమ్మ అందించారు. ఇందులో అండగా అదే వేదికగా 2023 10వ తరగతిలో పాఠశాల మొదటి స్థానం సంపా దించిన కుడితి పల్లి గ్రామానికి చెందిన తరుణ్ కు వైసిపి నాయకులు పాఠశాల విద్యా కమిటీ మెంబర్ అన్నమాల ప్రభాకర్ రెడ్డి పదివేల రూపాయలు సాయం అందించారు. గత సంవత్సరం కూడా ఆయన పదవ తరగతి మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థినికి రూ.5 వేలు అందించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ కార్యక్రమంలో హెచ్ఎం డేవిడ్, వైసిపి సీనియర్ నాయకు లు చిట్టమూరు అజయ్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ రాజేశ్వరమ్మ, సుధాకర్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు కాంతా రావు, శ్రీనివాసులు, బలరామయ్య, అంజియ్య, మహమ్మద్ రఫీ, లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

పల్లెనిద్ర చేపట్టిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర - కావలి: భవిష్యత్తుకు గ్యారంటీ - చైతన్య రథయాత్ర కార్యక్రమంలో భాగంగా కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయితీ చిన్నరాముడు పాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు మంగళవారం రాత్రి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలీట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విచ్చేసి మత్స్యకారులకు భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం పై పూర్తి అవగాహనను కల్పించారు. అనంతరం కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామంలో టిడిపి శ్రేణులు రచ్చబండలా మరొక బహిరంగ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపెంట గ్రామపంచాయతీ సమస్యలను చర్చించుకున్నారు. బీసీల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేసే టిడిపిని గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వక్తలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అధిక సంఖ్యలో విచ్చేసిన ప్రజలతో అక్కడ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలైన కోలాటం కాసేపు వీక్షించారు. అక్కడే రాత్రి భోజనం చేసి రామాలయం ఆవరణలో ఉన్న అరుగుపై టిడిపి శ్రేణులు అందరూ పల్లె నిద్ర చేశారు.

కాకర్ల ఆర్థిక సాయం

విశాలాంధ్ర- ఉదయగిరి: పట్టణంలోని దిలార్ భాయ్ వీధికి చెందిన టిడిపి కార్యకర్త షేక్ రషీద్ అనారోగ్యంతో బాధపడుతూ నెల్లూరు లో ఓ ప్రైవేట్ ఆసు పత్రిలో చికిత్స పొందుతు న్నారు. బుధవారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల సురేష్ నెల్లూరు లో ఓ ప్రైవేట్ వైద్యశాలలో బ్రెయిన్ స్ట్రోక్ తో బాధ పడుతూ చికిత్స పొందుతున్న షేక్ రషీద్ ను పరామర్శించి ఆరోగ్యం పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు 20వేల రూపా యలు ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. స్థానిక టిడిపి నాయకులు షేక్ రియాజ్ బాధితుడి వివరాలు కాకర్ల దృష్టికి తీసుకు వెళ్లారు. స్పందించిన కాకర్ల సురేష్ ఆర్థిక సహాయం అందిం చారు. కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా కాకర్లకు కృతజ్ఞతలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ ఉస్మాన్ అలీ, షేక్ నూరుల్లా పాల్గొన్నారు.

ముస్లిం పెద్దలతో సీఐ సమావేశం

విశాలాంధ్ర- ఉదయగిరి: బక్రీద్ పర్వ దినం సందర్భంగా కుర్బానీ పేరుతో గోవధ చేయరాదని స్థానిక ముస్లిం పెద్దలతో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కార్యా లయ ఆవరణలో బుధవారం సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భం గా స్థానిక సీఐ విగిరి బాబు ఉదయగిరి సీతారాంపురం దుత్తలూరు వరికుంటపాడు మండలాల్లో బక్రీద్ పండ గను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. కుర్బానీ పేరుతో గోవధ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకో వాల న్నారు. ఈ సం దర్భంగా ముస్లిం సోదరులకు సీఐ గిరిబాబు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయకుంటే ఆందోళనకు సిద్ధం

- దిపేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ హెచ్చరిక

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: జిల్లా లోని అన్ని ప్రైవేటు కళాశాలలో రిజర్వేషన్లు అమలు చేయాలని, అధిక ఫీజుల దోపిడీ, పాఠ్య నోటు పుస్తకాల అమ్మకాలపై చర్యలు తీసుకోవాలని, అనుమతి లేని, నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న కళాశాలల సంబంధించి ఇచ్చిన సమగ్ర ఆధారాలతో కూడిన వివరాలపై విచారణ చర్యలు తీసుకోవాలని, కళాశాలలో ఫీజులు వివరాలు అధ్యాపక అర్హతలతో కూడిన వివరాలు తెలుపుతూ నోటీసు బోర్డు పై ఉంచాలని,విద్యార్థి తల్లిదండ్రులు బోర్డు అధికారులు కళాశాలల యాజమా న్యాలతో ప్రతి కళాశాల జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రం ఇంటర్మీడియట్ బోర్డ్, కార్యాలయం లో నెల్లూరు జిల్లా ఆర్.ఐ.ఓని కలిసి సమర్పించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను పెంచే విధంగా కింది డిమాండ్ల పై విచారణ చర్యలు తీసుకొని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శిఖరం నరహరి వైస్ ప్రెసిడెంట్ లు కె.శ్రీనివాసుల రెడ్డి, సి.మహేష్ కుమార్, బి వి .సురేష్ సహాయ కార్యదర్శి నూకరాజు, డి.కమలకర్ రావు.తదితర విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంరక్షణ చిన్నారికి ఘనంగా పుట్టినరోజు వేడుక

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త, బిపియస్ అధినేత బెజవాడ ప్రకాష్ - శకుంతలమ్మ దాతృత్వంతో సంయుక్త సేవా సంస్థ ద్వారా సంరక్షిస్తున్న ఈశ్వర్ కు బుధవారం స్థానిక సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఘనంగా పుట్టినరోజు వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఉపాధ్యక్షుడు గంధం ప్రసన్నాంజనేయులు, గౌరవ సభ్యులు విశ్రాంత లెక్చరర్ యమ్ వియన్ ప్రసాద్ రావు మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా బెజవాడ ప్రకాశ్ - శకుంతలమ్మ లు తండ్రి లేని ముగ్గురు పిల్లల్ని దత్తత తీసుకొని చదివించడమే కాకుండా వారి జీవనాధారం కోసం ప్రతి నెలా నిత్యావసర వస్తువులు, బియ్యం అందిస్తూ వారి భవిష్యత్తు గురించి ఆలోచించి, ఆ పిల్లల పేర్ల మీద ప్రతి నెలా పోస్టాఫీసు నందు తలా రూ.1000 జమ చేస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారని తెలిపారు. వారు తీసుకున్న ముగ్గురు పిల్లల్లో ఒకరైన ఈశ్వర్ కి ఈ రోజు సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఘనంగా పుట్టినరోజు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముగ్గురు పిల్లల్ని అక్కున చేర్చుకొని సంరక్షిస్తున్న ప్రకాశ్ - శకుంతలమ్మ దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలు అందరూ మంచిగా చదువుకోని మంచి పేరు తెచ్చుకోవాలని, మిమ్మల్ని చదివిస్తున్న దాతలకు, సంస్థకు మంచి పేరు తీసుకోని రావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని ఈశ్వర్ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు.

ప్రజల నోట్లో మట్టి కొట్టిన వైసీపీ ప్రభుత్వం

- టిడిపి మాజీ కార్పొరేటర్ల ధ్వజం

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వ కుండా వైసిపి ప్రభుత్వం ప్రజల నోట్లో మట్టి కొట్టిందని టిడిపి మాజీ కార్పొరేటర్, ఆ పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్ ధ్వజ మెత్తారు. నెల్లూరులోని టిడిపి కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఉచ్చి భువనే శ్వర్ ప్రసాద్, టిడిపి నగర అధ్యక్షుడు మామి దాల మధు తదితరులు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధి కారంలో ఉండగా నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో 35వేల కుటుంబాలకు టిడ్కో ఇల్లు మంజూరు చేసి వెంకటేశ్వరపురం లో 4800 ఇళ్లను 95 శాతం పూర్తి చేసిందన్నారు. అల్లీపురం, అక్కచెరువుపాడు, కల్లూరు పల్లి, కొండ్లపూడి, ఇరుగాళమ్మ గుడి ప్రాంతా ల్లో సుమారు 27 312టిడ్కో ఇళ్లను ప్రారంభించి 50 శాతం పైగా టిడిపి ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేశా రని తెలిపారు. 2018 - 19 ఆర్థిక సంవత్సరంలో సుమారు 30 కోట్ల రూపాయలకు పైగా టిడ్కో లబ్ధిదా రులు ప్రభుత్వానికి చెల్లించారని వారు వివరించారు. ప్రజల దురదృష్టం కొద్దీ ప్రభుత్వం మారడంతో పేదల ఇళ్లను బూజు పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు కట్టిన డబ్బును బ్యాంకుల్లో వేసుకుని ప్రభుత్వం వడ్డీ తనకు జమ చేయించు కుంటుందని పేర్కొన్నారు. పేదలకు ఇంతవరకు ఇల్లు ఇవ్వకపోగా, డబ్బులు చెల్లించిన వారిలో ఏ కారణం లేకుండా సుమారు 1872 మంది లబ్ధిదారులను తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 60 సంవత్సరాలు దాటిందని 3021 మందికి బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు నిరాకరించాయని పేర్కొన్నారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ఇప్పటి మాజీ మంత్రి, సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ప్రతిరోజు అప్పటి మంత్రి నారాయణ మీద అవినీతి ఆరోపణ చేస్తూ వచ్చారని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత మా అప్పటి మంత్రి నారాయణ చేసిన అవినీతి ఏమిటో ఇప్పటికీ తేల్చలేకపోయారని విమర్శించారు. నోరు ఉంది కదా అని పారేసుకోవడం నెల్లూరు నగర ఎమ్మెల్యేకి అల వా టుగా మారిందన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే బూతులు తిట్ట డం మాజీ మంత్రి అనిల్ కు అలవాటు అయిందన్నారు. ఎన్నికల ముందు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చిన సీఎం జగన్ ఇప్పుడు లోన్ల పేరుతో అగ్రి మెంట్లు పేద లను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రెండు నెలల లోపు ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వకుంటే టిడిపి ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళనకు దిగు తామని హెచ్చరించారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్లు సత్య, ప్రశాంత్, జహీర్, టిడిపి నాయకులు కువ్వారపు బాలాజీ, మోహిద్దీన్, మహేంద్ర రెడ్డి, సుభాన్, తానే మస్తాన్, వెంకటేశ్వర్ రెడ్డి, పెనుబర్తి సాయి, శ్రీనివాస రావు పాల్గొన్నారు.

ఘనంగా విద్యుత్ భద్రత వారోత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ విద్యుత్ భద్రత వారోత్సవాలు జిల్లాలో అన్ని డివిజన్ లలో ఈ నెల 26 వ తేదీ నుండి జరుగుతున్నాయని, జులై 2వ తేదీ ముగుస్తాయని తెలిపారు. వినియోగదారులకు విద్యుత్ భద్రతపై అవగాహన కార్యక్రమంలో ప్రతి ఉద్యోగి పాలుపంచుకోవాలని తెలిపారు. వేసవిలో విద్యుత్ వాడకం పెరుగుతుందని, ఎండల నుంచి ఉపశమనం కోసం ఏ.సీ.లు, కూలర్లు, ఫ్యాన్లు వంటి ఎలక్ట్రికల్ గృహోపకరణాల వాడకం అధికమైందన్నారు. ఈ నేపథ్యం లో ముఖ్యంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదాలు సంభవించి విలువైన ఆస్తి, ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టుతున్నామని ఎస్.ఈ. గారు తెలిపారు. షార్ట్ సర్క్యూట్ కు కారణాలు, నివారణ చర్యలకు ఆయన వివరించారు. ప్రమాదాలకు ముఖ్య కారణాలు లోడుకు తగినట్టు కాకుండా తక్కువ గేజ్ విద్యుత్ వైర్లను వినియోగించడం. నాణ్యతలేని తక్కువ గేజ్ వైర్లను వాడటం, తగిన సామర్థ్యం లేని వైర్లతో ఏసీలు,హీటర్లు వంటివి వాడటం. వైర్ల సామర్థ్యానికి మించి ఎంసీబి, ఎంసిసిబి లను బిగించటం ఎర్త్ వైరు ఫేజ్ వైరు కన్నా చిన్నది వాడటం ఎర్త్ పిట్ లేకపోవడం. ఉన్నా నిర్వహణ సరిగా లేకపోవటం 25 ఏళ్ల దాటిన తర్వాత విద్యుత్ వైర్లు, ఎంసీబి, ఎంసిసిబి లను మార్చకపోవడం తడి చేతులతో స్విచ్‌లు ఆన్, ఆఫ్ చేయకూడదన్నారు. అతుకుల విద్యుత్ తీగలు ఉంటే వెంటనే మార్పించుకోవాలని, తక్కువ ఎత్తులో తీగలు ఉంటే విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. అనధికారికంగా ట్రాన్సుఫార్మర్ల వద్ద ఫ్యూజులు మార్చడం, మరమ్మతులు చేయడం చేయొద్దని వేసవి కాలంలో ఏ.సీ.ల వినియోగం ఎక్కువగా ఉంటుందని, ఎప్పటికప్పుడు ఏసీలను సర్వీసింగ్ చేయిం చాలన్నారు. తగిన సామర్థ్యం ఉన్న వైర్లతోనే ఏసీలు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ పరి కరాలను ఉపయోగించాలి. తక్కువ సామర్థ్యం వైర్ల తో ఏ.సి. లను వాడకూడదన్నారు. ఎంసీబి, ఎంసిసిబి రేటింగ్ ను విద్యుత్ వైర్ల సామర్థ్యానికి సమానంగా ఉన్నవి మాత్రమే వాడాలన్నారు. తగిన రేటింగ్ ఉన్నవే వాడాలని, కిలో వాట్ కన్నా ఎక్కువ సామర్థ్యం ఉన్న ప్రతి ఇల్లు, షాప్, మాల్ ఆఫీసులో తప్పని సరిగా ఈఎల్ సిబిలు వాడాలన్నారు. 20 ఏళ్ల దాటిన విద్యుత్ వైర్ల సామర్థ్యాన్ని పరీక్ష చేయాలని, 25 ఏళ్లు దాటిన విద్యుత్ వైర్లలో ఇన్సులేషన్ పాడవుతుంది. తప్పనిసరిగా మార్చాలన్నారు. ప్రతి ఇంటిలో న్యూట్రల్ కు, ఎర్తింగ్ కు ఎర్త్ పిట్స్ ఏర్పాటు చేయాలని, వేసవిలో తప్పని సరిగా ఎర్త్ పిట్స్ ను నీటితో నింపాలని, ఇల్లు, షాపు, ఆఫీసు, షాపింగ్ మాల్ లో ఎక్కువ సర్క్యూట్ గా డివైడ్ చేసి, లోడుకు తగినంత వైర్ల సామర్థ్యాన్ని వాడాలన్నారు. ఈకార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సోమశేఖర్ రెడ్డి, జయకృష్ణారెడ్డి, బెనర్జీ, పరంధామయ్య, మధు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ బాల చంద్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్, మధు ట్రేడ్ యూనియన్ నాయకులు, అసోసియేషన్ నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

రూ.40 లక్షలతో సి.సి.రోడ్లు, డ్రైన్లకు శంకుస్థాపన

విశాలాంధ్ర- నెల్లూరు సిటీ: నెల్లూరు నగరంలోని 3, 4వ డివిజన్ లకు సంబంధించి 3వ డివిజన్ ప్రశాంతి నగర్ వద్ద రూ. 40 లక్షలతో సి.సి. రోడ్లు, 4వ డివిజన్ సత్య నారాయణ పురం సెంటర్ వద్ద రూ.40 లక్షలతో సి.సి.రోడ్లు, డ్రైన్లకు నగర శాసన సభ్యు లు డాక్టర్ పి. అనీల్ కుమార్ శంకు స్థాపన చేశారు. నగర నియోజక వర్గంలో ఎక్కడెక్కడ పెండింగ్ పనులు వున్నాయో అన్నింటినీ పూర్తి చేసు కుంటూ ముందు కెళతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎం.డి.ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు సంక్రాంతి అశ్విని, పోలంరెడ్డిలక్ష్మీ ప్రత్యూష, వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

పంట కాలువ పూడిక తీయించండి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని చాముండి వారి తోట, నెల్లూరు చెరువుకు పక్కనే ఉన్న పంట కాలువలో పూడి క తీయించా లని జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు అన్నారు. మంగళవారం చా ముండి వారి తోటలో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని తెలుసుకుని ఆయన జన సైనికులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులో నుంచి నీళ్ల విడుదల చేయక పోవడంతో పంట కాలువ పూర్తిగా చెత్తతో నిండి పోయిందన్నారు. ప్రభుత్వం చెత్తపన్ను, ఇంటి పన్ను కట్టించుకుంటుందే తప్ప అధ్వానంగా ఉన్న పారిశుధ్య సమస్యను పరిష్క రించలేక పోతు న్నారన్నారు. నగర ఎమ్మెల్యే అనిల్ జిల్లా కార్యా లయంలో కూర్చుని ప్రగల్భాలు పలుకుతున్నారని, టిడిపిని తిట్టడమే పనిగా పెట్టు కున్నారని విమర్శించారు. వారిని తిట్టడంలో చూపే శ్రద్ధ కనీసం10 శాతం పారిశు ధ్యం వైపు దృష్టి పెట్టాలన్నారు. కమిషనర్ దృష్టికి ఈ సమ స్యను తీసుకెళ తామన్నారు. ఈ చెత్త సమస్యను పరిష్కరించకపోతే జనసేన తరుపున వీటిని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు వెంకటేష్, ఉదయ్, సాయి, వెంకటేశ్వర్లు, ప్రవీణ్ , కిషోర్ , సుధా పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం విజయవంతం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలం లోని గోనుపల్లి గ్రామ పంచాయతీ పరిధి లోని గ్రామాల్లో 26,27 తేదీల్లో సోమవారం, మంగళ వా రం జరిగిన గడప గడప కు ప్రోగ్రాం లో తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు వెంకట గిరి నియోజకవర్గ సమన్వయ కర్త నేదురు మల్లి రాంకుమార్ రెడ్డి, ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమానికి రాపూరు మండలం లోని ప్రతి గ్రామ పంచాయతీ నుంచి వచ్చి కార్యక్రమంను విజయవంతం చేసిన యువకులకు, కార్యకర్తలకు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రముఖ పుణ్యక్షేత్ర మైన పెంచలకోన ఆలయ పాలకవర్గ మాజీ చైర్మన్ నెల్లూరు రవీంద్రరెడ్డి, గోనుపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ నెల్లూరు శివకుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

సమస్యలు పట్టని మండల సమావేశం

విశాలాంధ్ర- కందుకూరు రూర ల్: స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో గ్రామ సమస్య లను గాలికి వదిలారు. బుధవారం ఎంపీపీ ఇంటూరి సుశీల అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. గత సమావేశంలో ప్రజా ప్రతినిధులు అడిగిన గ్రామ సమస్యలను నేటికీ పరిష్కరించ లేదని అధికారులను ప్రజా ప్రతినిధులు ప్రశ్నించారు. తూతూ మంత్రంగానే సమావేశం నిర్వహించి మమ అనిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి విజయశేఖర్, ఎం ఈఓ వెంకటేశ్వర నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

1,94,842 మంది తల్లుల ఖాతాలకు రూ. 292.26 కోట్లు అమ్మఒడి నగదు జమ

- జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలో 2022-23 ఏడాదికి సంబంధించి 1,94,842 మంది తల్లుల ఖాతాలకు రూ. 292.26 కోట్లు నిధులను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జమ చేశారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. బుధవారం వరుసగా నాలుగో ఏడాది అమ్మఒడి నిధులను పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నుంచి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి విడుదల చేయగా, నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్ర మంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణ మ్మ, జేసీ కూర్మనాథ్, జిల్లా విద్యాశాఖ అధి కారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మీడియా తో మాట్లాడుతూ తల్లిదండ్రులకు ఎలాంటి ఇబ్బంది లు లేకుండా విద్యార్థుల కలలను సాకారం చేయడమే లక్ష్యంగా, ఎక్కడా ఖర్చుకు వెనకాడకుండా ముఖ్య మంత్రి అమ్మ ఒడి పథకాన్ని అమలు చేస్తున్నా రన్నారు. విద్యా వ్యవస్థలో అనేక రకాల సంస్కరణలు అమలు చేస్తూ పేద విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి విద్యార్థుల తల్లిదండ్రుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు తెలిపా రు. అమ్మఒడి విద్యార్థుల చదువుకు పేద రికం అడ్డు రాకూడదని, ప్రతి తల్లి తమ బిడ్డలను చదివిం చా లనే ఆలోచన చేసేలా అమ్మఒడి పథకాన్ని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారని జేసీ తెలిపా రు. పుట్టిన బిడ్డకు అందించే వైయస్సార్ సంపూర్ణ పోషణ నుంచి విద్యార్థి దశ వరకు అనేక దశల వారీగా కార్యక్ర మాలను రాష్ట్ర ప్రభుత్వం రూ పొందించి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి బడిలో ఉండాలనే లక్ష్యంతో విద్యా వ్యవస్థలో అనేక కార్యక్రమాలను అమలు చేసినట్టు చెప్పారు. ప్రతి తల్లి ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి మెరుగైన విద్యను వారికి అందించాలని పిలుపు నిచ్చారు. తొలుత అమ్మఒడి నగదుకు సంబంధించిన మెగా చెక్కును విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి గంగాభవాని, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, డిప్యూటీ డీఈవో లక్ష్మీ ప్రసూన, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

త్వరిత గతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి: ఎంఎల్ఏ

విశాలాంధ్ర - కావలి : పేదలందరికీ ఇల్లు కార్యక్ర మంలో భాగంగా నిర్మిస్తున్న జగనన్న లే-అవుట్లను త్వరిత గతిన పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలిపారు. కావలి ఆర్డీవో కార్యా లయం లో ఆర్డీవో వి.కే.శీనా నాయక్ అధ్వర్యంలో నిర్వ హిస్తున్న సమీక్షా సమా వేశం లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ కాలనీలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. కాంట్రాక్టర్లు పనులను జాప్యం చేస్తున్నా రని, వారి ఇబ్బందులను తెలుసు కున్నామని, వారికి రావలసిన అన్ని బిల్లులు చెల్లిస్తామని, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తా మని ఆయన అన్నారు. 10,000 కు పైగా ఇళ్ళను కావలి లో పట్టణంలో నిర్మించడం విశేష మని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, గంధం ప్రసన్నాంజ నేయులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా చూడాలి

విశాలాంధ్ర - కలువాయి :కలువా యి మండలంలోని తెలుగురాయ పురం గ్రామంలో గడప గడపకు మన ప్రభు త్వం వెంకటగిగి నియో జవర్గ సమన్వ యకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి కార్యక్రమం నిర్వహిం చారు. జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందు తున్నాయా? అని ప్రతి గడపలో గ్రామ స్తులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జగనన్న సంక్షేమ పథకా లను ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్య లను అడిగి తెలుసుకుని, అర్హత ఉండి పథకాలు అందని లబ్ధిదారులకు వెంటనే ఆ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అనీల్ కుమార్ రెడ్డి, ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి , సొసైటీ చైర్మన్ చల్లా సుబ్బరామి రెడ్డి, మండల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయ కులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడుని కలిసిన ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ని, విజయ వాడలోని ఆయన నివాసంలో కందుకూరు నియో జక వర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కందుకూరు నియోజక వర్గంలో జరుగుతున్న పార్టీ కార్యక్రమాల గురించి నాగేశ్వర రావు వివరించారు. ఇంటింటికి మీ ఇంటూరి కార్యక్రమం, ప్రజల సమస్యలు తెలుసు కోవడానికి ఉపయోగప డుతుందని, నియోజవర్గంలోని అన్ని గ్రామాల్లో కొనసాగించాలని అచ్చెంనాయుడు సూచిం చారు. నెల్లూరు జిల్లాలో జరుగుతున్న యువగళం పాదయాత్ర పై నేతలు చర్చించారు.

50 శాతం రాయితీ పై పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని నేకునాం పురం

గ్రామ సచివాల యం లో సింగ మ నేనిపల్లి గ్రా మ రైతులకు 50 శాతం రాయితీ తో పచ్చి రొట్ట విత్తనాలు(జను ములు) పంపిణీ చేసిన ట్లు మండల వ్యవసాయశాఖ అధికారి ఎం. హేమంత్ భరత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం మండలానికి జనుములు 199 క్వింటాళ్లు, పిల్లిపెసర 21.40 క్వింటాళ్లు, జీలుగ 1.90 క్వింటాళ్లకు రైతులు రిజి స్ట్రేషన్, నగదు చెల్లిం చారని తెలిపారు. జనుము కేజీ పూర్తి ఖరీదు 84 రూపాయలు రైతు కట్టాల్సింది 42 రూపాయలు, పిల్లిపెసర కేజీ పూర్తి ఖరీదు 97 రూపాయలు రైతుకట్టాల్సింది కేజీ 48.50 రూపా యలు, జీలుగ పూర్తి ఖరీదు కేజీ 79 రూపాయలు రైతు కట్టాల్సింది కేజీ 39.50 రూపాయలు అని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకొని నగదు చెల్లించి న వారికి విత్తనాలు రైతు భరోసా కేంద్రంకు తెప్పించి పంపిణీ చేస్తామని తెలిపారు. పచ్చి రొట్ట ఎరువులు వల్ల భూమి గుల్లబారి, నేల నీటిని పీల్చుకునే గుణం మెరుగు పడుతుందని, భూమి భౌతిక రసాయనిక స్వరూపం మారి, భూసారం వృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసా య సహాయకులు వై.ప్రభు, రైతులు పాల్గొన్నారు.

రాజగోపాల్ రెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర -ఉదయగిరి: స్థానిక నియోజకవర్గ సమన్వయ కర్తగా రాష్ట్ర వైసీపీ మేకపాటి రాజగోపాల్ రెడ్డిని ప్రక టించింది. బుధవారం మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని నియోజక వర్గంలోని సర్పంచులు, వైసీపీ నాయకులు, అభి మానులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శకునాలపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి శాలువా పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ మేకపాటి రాజగోపాల్ రెడ్డి గెలుపునకు శక్తివంచ లేకుండా అందరం కలిసికట్టుగా కృషి చేస్తా మన్నారు. నియోజకవర్గ అభివృద్ధి మేకపాటి కుటుంబంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం ఉదయ గిరి మండల వైసీపీ నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, సుబ్బారెడ్డి, బసిరెడ్డి కృష్ణారెడ్డి, రామోహన్ రెడ్డి పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజన సెల్ కన్వీనర్ గా ఆర్మాట్ కుమార్

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: బిజెపి జిల్లా ఓబిసి

మోర్చా విశ్వకర్మ యోజన సెల్ కన్వీన ర్ గా ఆర్మాట్ కు మార్ ను నియమిం చినట్లు, బిజెపి జిల్లా అధ్యక్షులు జి.భరత్ భరత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కో కన్వీనర్ గా ఉదయగిరి నిరంజన్, జిల్లా సభ్యులుగా పాలూరు చంద్రను నియ మించి నట్లు తెలిపారు. వారిని నియమిం చినం దుకు శాలువా కప్పి ఆహ్వానించారు. భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు యాకసిరి ఫణి రాజు నియామక పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ తనను నమ్మి బాధ్యతను అప్పగించిన నాయకులకు కృతజ్ఞ తలు తెలుపుతున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో బిజెపి చిన్న బజార్ మండల అధ్యక్షులు మారం కృష్ణ, బిజెపి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ముని సురేష్, బిజెపి సోషల్ మీడియా కో కన్వీనర్ లోకేష్, మదన్, సాయి, శశి పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్ శుభాకాంక్షలు:అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బక్రీద్ పండు గ త్యాగానికి ప్రతీక అని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజక వర్గ ఇంఛార్జి అబ్దుల్ అజీజ్ తెలిపారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండ డమే ఈ పండుగ ఇచ్చే సందేశ మన్నా రు. గురువారం బక్రీద్ నేపథ్యంలో ముస్లిం లకు ప్రజలకు శుభాకాంక్షలు తెలు పుతూ ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. బక్రీద్ పర్వదినం రోజున ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుం దన్నారు. ఈ పండుగ త్యాగనిరతికి ప్రతీక అని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదర భావం చూపాలని పేర్కొన్నా రు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చే స్తుం దని, మహ నీ యుని త్యాగానికి గుర్తు గా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపు కుంటారని పేర్కొన్నారు. దైవప్రసన్నం కోసం తనకిష్టమైన ఎలాంటి వస్తువు నైనాత్యాగం చేయాలని 'ఖుర్బాని' సంప్రదాయం ప్రతి యేటా గుర్తు చేస్తుందని తెలిపారు. ప్రజ లందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

బాధితురాలికి కాకర్ల సురేష్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర- నెల్లూరు: కొండాపురం మండలం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బాధితురాలికి కాకర్ల సురేష్ ఆర్థిక సాయం చిట్టినేని ఉమామహేశ్వరి కొంత కాలం నుండి కాలు గాయంతో బాధపడుతుండగా అక్కడ స్థానిక టీడీపీ నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ , ఉదయగిరి టిడిపి నాయకులు కాకర్ల సురేష్ దృష్టి కి తీసుకురాగా విషయం తెలుసుకుని ఆయన కుటుంబ సభ్యులను విచారించగా కాలు ఇన్ఫెక్షన్ అయ్యింది డాక్టర్ సర్జరీ చేయాలన్నారని కుటుంబ సభ్యులు తెలపగా వెంటనే స్పందించి కాకర్ల సురేష్ తమ వంతు సాయంగా 25 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

వైసిపి నుంచి తీసివేస్తే టిడిపిలోకి వెళ్లారు

- అభివృద్ధి పనుల్లో ఎమ్మెల్యే అనిల్

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: వైసిపి నుంచి పదవులు పొందిన వాళ్ల పనితీరు నచ్చక, పార్టీ నుంచి సస్పెండ్ అయిన వాళ్లు టిడిపి లోకి వెళ్లారని, నగర ఎమ్మెల్యే పి.అనిల్ కుమార్ యాదవ్ ఎద్దేవా చేశారు. స్థానిక 3, 4వ డివిజన్ లోని ప్రశాంతి నగర్ వద్ద సుమారు రూ.40 లక్షలతో సి.సి. రోడ్లు, 4వ డివిజన్ సత్యనారాయణపురం సెంటర్ వద్ద రూ.40 లక్షలతో సి.సి.రోడ్లు, డ్రైయినేజీల నిర్మాణానికి ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తమ వైసిపి ద్వారా గెలిచి పనితీరు నచ్చని వాళ్లను, పార్టీ తక్షణమే సస్పెండ్ చేస్తుందని హెచ్చరించారు. అటువంటి వాళ్లు వివిధ పార్టీలలో చేరడం సహజమన్నారు. భవిష్యత్తులో అటువంటి వాళ్లకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని విమర్శించారు. నగర పరిధిలో ప్రజల సౌకర్యార్థం రోడ్లు, కాలువలు నిర్మించేందుకు, తాగునీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు చేపడతానన్నారు. పెండింగ్ నిర్మాణా లను త్వరతగతిన పూర్తిచేసేలా చర్యలు చేపడతానన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎం.డి.ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు సంక్రాం తి అశ్విని, పోలంరెడ్డి లక్ష్మీ ప్రత్యూష పాల్గొన్నారు.

అంకమ్మ ఆలయానికి విరాళం

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: అంకమ్మ తల్లి దేవస్థానం పునర్నిర్మాణానికి కందుకూరు శాసనసభ సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి, అంకమ్మ తల్లి భక్తులు కలసి ప్రతిష్టా త్మకంగా నిర్మిస్తున్నారు. పునర్నిర్మాణం లో భాగంగా అమ్మవారి పాదాల చెంత బంగారు యంత్రం కోసం సహకరించిన ఘట్టుపల్లి మల్లికార్జున శర్మ శ్యామల కుమారుడు, కోడలు ఫణి కుమార్ హనీష కృష్ణ భరత్ శ్రీవత్స కలసి అమ్మవారికి 2 గ్రాముల బంగారం ఇచ్చారు. పునర్నిర్మాణం కోసం తన్నీరు వెంకటస్వామి ధర్మపత్ని నాగలక్ష్మి 1001 రూపాయలు యెనిమిరెడ్డి వెంకటరెడ్డి కి అందించారు. వెంకటరెడ్డి మాట్లాడుతూ అమ్మవారికి కానుకగా సమర్పించిన ప్రతి ఒక్క భక్తునికి వారి కుటుంబం ఐశ్వర్యాలతో తులతూగాలని. ఆశిస్తున్నామన్నారు. ముందుగా భక్తులందరికీ పునర్ని ర్మాణ కమిటీ తరపున తొలి ఏకాదశి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాల మాల్యాద్రి, మంచిరాజు మురళీమోహన్ పాల్గొన్నారు.

ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర -వలేటివారి పాలెం: మండలం లోని పోకూరు ఎస్సి కాలనీ వద్ద జల్ జీవన్ మిషన్ కింద 29.66లక్షలతో నిర్మిం చనున్న ఓవర్ హెడ్ టాంక్ నిర్మాణానికి పోకూరు ఎంపీటీసీ నూక తోటి విజయ లక్ష్మి ఆధ్వ ర్యంలో జరుగుతున్న శం కు స్థాపన కార్యక్ర మానికి కందుకూరు శాసన సభ్యులు మాను గుంట మహీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం త్వరతిగతిన, నాణ్యత గా నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో మండలమీడియా అధికార ప్రతి నిధి పరిటాల వీరాస్వామి, మండల జేసీఎస్ కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు, నాయకులు నూకతోటి వీరనారాయణ, అత్తోట చెన్నయ్య కంచర్ల బాలాజీ పోకూరు వైసీపీ నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని టిడిపి నాయకులు

విశాలాంధ్ర -కందుకూ రు రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా ను టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నా యుడు , పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, బోండా ఉమా మహే శ్వర రావు, మాజీ మంత్రులు నక్కా ఆనంద బాబు , దేవినేని ఉమామ హే శ్వరరావు , ఎమ్మె ల్సీ పరుచూరి అశోక్ బాబు , కందు కూరు నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం సచి వాలయంలోని ఆయన చాంబర్లో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, కందుకూరు నియోజకవర్గంలో ఓటర్ లిస్టుల్లో జరుగు తున్న అవకతవకలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ ఉన్నతా ధికారుల తో సమగ్రమైన విచారణ జరిపి దొంగ ఓట్లను తొలగించాలని , అర్హులైన వారికి ఓటుహక్కు కల్పిం చాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా రాష్ట్రంలో జరుగుతున్న అవకతవకలు తమ దృష్టికి వచ్చాయని వాటి మీద సమగ్రమైన విచారణ జరిపి అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత అధికారులపై చట్టపర మైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. శివరాం వెంట నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , విశ్వనాధపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ బొలినేని నాగేశ్వరరావు ఉన్నారు.

పచ్చిపాల మృతదేహానికి సోమిరెడ్డి నివాళులు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండల కేంద్రంలోని టిడిపి సీనియర్ నాయకులు పచ్చిపాల రామిరెడ్డి అనారోగ్యంతో మంగళ వారం మృతి చెందారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కుమా రుదు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆయన మృతదేహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం టిడిపికి ఆయన చేసి న సేవలను కొనియాడారు. మండల వ్యాప్తం గా అన్ని పార్టీల నాయకులు ఆయన మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పిం చారు. రాజకీయంగా ఆయన చేసిన సేవలను చర్చించుకోవడం విశేషం. సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఆయన మనుబోలు మండలంలో పార్టీ అధ్యక్షులుగా పనిచేశా రన్నారు. ఆయన మృతి తీరని లోటు అన్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన కుమారుడు రామిరెడ్డికి తన ప్రగాఢ సాను భూతి తెలుపుతున్నామన్నారు ఆయనతో పా టు గాలి రామకృష్ణారెడ్డి, కోదండ రామిరెడ్డి, రాయ పాటి కిరణ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, సానె వెంకటరమణయ్య, చల్ల గిరి చిట్టిబాబు, చల్ల గిరి ప్రసాద్, అశోక్, చింతల వెంకటేశ్వర్లు, పుట్ట మస్తాన్, మండల వ్యాప్తంగా టిడిపి నాయ కులు, జనసేన మండల అధ్యక్షుడు, పెనుమాక ప్రసాద్, జాకీర్, ఖాజావల్లి, పవన్, వైసిపి నాయకులు ఏడెం మల్లికార్జున్ రెడ్డి, నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, చేరెడ్డి రామిరెడ్డి, అనుమాల ప్రభాకర్ రెడ్డి, మండల వ్యాప్తంగా వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పచ్చిపాల జయరామిరెడ్డి మృతి తీరనిలోటు: అనమాల

విశాలాంధ్ర -మనుబోలు: పచ్చిపాల జయరాం రెడ్డి మరణం మనుబోలు గ్రామానికి తీరని లోటని వైసిపి నాయకులు అను మా ల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని పేరు పేరునా ఆప్యాయంగా పలక రించే పచ్చిపాల జయరామి రెడ్డి మరణంతో మనుబోలు గ్రామంలో విషాద ఛాయలు అలు ముకున్నాయి. జయరామిరెడ్డి స్మృతులు స్మరించుకుంటూ ప్రజ లంతా బాధ పడుతున్నారన్నారు. ముఖ్యంగా సంగమేశ్వర స్వామి తిరుణా ల్లంటే జయరామ రెడ్డి గుర్తుకొస్తారన్నారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహవిష్కరణలో కూడా ప్రముఖ పాత్ర పోషిం చారన్నారు. గ్రామాభివృద్ధిని కాంక్షించే కిరణ్ రెడ్డి లాంటి మంచివారిని రాజకీయ అరంగ్రేటం చేయించిన ఘనత కూడా జయరామి రెడ్డిదే అన్నారు. గ్రామంలోని అందరి తోనూ సత్సంబంధాలు కలిగిన జయరామ రెడ్డి ఇక లేరన్న వార్త ప్రజలు జీర్ణించు కోలేకున్నారన్నారు. వ్యక్తిగతంగా తనకు కూడా మంచి మిత్రు డైన పచ్చిపాల జయరామ రెడ్డి మరణానికి చింతిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తు న్నానన్నారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీ మారను: ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తాను ఎట్టి పరిస్థితుల్లోనూ వైసిపి నుంచి వెళ్లబోనని నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజక వర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటన లో స్పష్టం చేశారు. టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎన్నికలు సమీపించే తరుణంలో తాను పార్టీ మారుతానని సమా వేశంలో చెప్పడాన్ని ఆయన ఖండించారు. ఇలాంటి అభూత కల్పనలు, అవాస్తవ విషయాలను ప్రచారం చేయడం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికే చెల్లిందన్నారు. లేనిపోనివి కల్పించి సమావేశంలో మాట్లాడటం దురుద్దేశ పూరితమైన వని పేర్కొన్నారు. వైసిపి అధినేత, ముఖ్యమంత్రి సీఎం జగన్‌మోహన్ రెడ్డి తనను నమ్మి ఎంపీ అభ్యర్థిగా గతంలో బరిలోకి దింపారని పేర్కొన్నారు. ప్రజలు ఆయన నిర్ణయాన్ని ఆమోదించి మంచి మెజారిటీతో గెలిపించారని గుర్తు చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభ్యర్థిగా అందరి కంటే ముందు ప్రకటించి తనపై ఉన్న నమ్మకాన్ని వెల్లడిం చారని తెలిపారు. దాన్ని కాపాడుకుంటానని, ఎట్టి పరిస్థితు ల్లో నైనా వైసీపీ అభ్యర్థిగా నెల్లూరు రూరల్ నిజకవర్గంలో బరిలో ఉంటానని స్పష్టం చేశారు. తాను రూరల్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నానని తెలిసిన వెంటనే ఒక పథకం ప్రకారం టిడిపి మోసపూరితమైన ప్రచారాన్ని ప్రారంభించిం దన్నారు. గత నాలుగు నెలలుగా ఈ విధమైన గోబెల్స్ ప్రచారం మొదలైందని విమర్శించారు. ప్రజలను అయోమ యానికి గురిచేసి తనకు, పార్టీకి నష్టం కలిగించాలనే ఉద్దేశంతోనే దీన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. టిడిపి తన లబ్ధికోసం ఒక మైండ్ గేమ్ ఆడుతోందని, దీన్ని ఎవరు నమ్మ బోరన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రాష్ట్ర ప్రజలకు, దేశంలో ఎక్కడా లేనంత సంక్షేమాన్ని అమలు చేస్తు న్నారని తెలిపారు. దీనికి ప్రజల నుంచి కూడా అద్భు తమైన స్పందన లభి స్తోం దని, గత నాలుగేళ్లలో ఎన్ని కల్లో లభించిన ఆదరణే మంచి ఉదాహరణ అని తెలిపారు. కేవ లం సంక్షేమానికే పరిమితం కాకుండా, అభివృద్ధికి కూడా సముచిత స్థానం కల్పించి ముందుకు సాగుతున్నారని పేర్కొ న్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం తథ్యమని పేర్కొన్నారు. టిడిపి కుయుక్తులతో లబ్ధి పొందాలని భావించడం పగటి కల మాత్రమేనని, దానివల్ల వారికి లభించే ప్రయోజనం ఏమీ లేదని పేర్కొన్నారు. ప్రజల చేత ఎన్నోసార్లు తిరస్కరణకు గురైన సోమిరెడ్డి చంద్రమోహ న్ రెడ్డికి ఇంకా జ్ఞానోదయం కలగలేదని, అందుకే ఇలాంటి తెలివిలేని మాటలు మాట్లాడుతున్నారని తెలిపారు. జిల్లా ప్రజలే కాదు.. రాష్ట్ర ప్రజలు కూడా వీరి మాటలను నమ్మబోరన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై పాఠశాల పిల్లలకు అఖిల భారత క్విజ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:జి20 ఈవెంట్‌లలో భాగంగా 8, 9,10వ తరగతి విద్యార్థులకు పాఠశాల స్థాయిలో ఆర్థిక అక్షరాస్యతను అందించాలనే లక్ష్యంతో భారతీయ రిజర్వ్ బ్యాంక్ "ఆర్థిక అక్షరాస్యతపై పాఠశాల పిల్లలకు అఖిల-భారత క్విజ్" నిర్వహిస్తోంది.21న మండల స్థాయిలో ప్రథమ బహు మతి పొందిన 74 మంది విద్యార్థులు జడ్పీ హైస్కూల్ దర్గామిట్ట బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి క్విజ్‌లో పాల్గొన్నారు. విద్యార్థులందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందించబడ్డాయి మొదటి, ద్వితీయ,తృతీయ బహుమతులు గెలుచు కున్న జట్లకు జేసీ రోనంకి కుర్మానాథ్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణ మ్మ సర్టిఫికెట్లు ప్రదానం చేసి అభినందించారు. మొదటి, ద్వితీయ తృతీయ బహుమతులు గెలుచుకున్న జట్లకు వరుసగా రూ.10,000, రూ. 7,500 రూ.5,000 నగదు బహుమతిని వారి ఖాతాలకు నేరుగా ఆర్‌బిఐ నుండి అంద జేస్తారు. మొదటి బహుమతి గెలుచుకున్న జట్టు 14.7.2023న రాష్ట్ర స్థాయి క్విజ్‌లో పాల్గొంటుంది. జడ్పీ హైస్కూల్ శ్రీకో లను, ఎఎస్‌పేట మండలం, ఎన్‌జ్యోత్స్న, టి.ప్రవీణ్ కుమా ర్ ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. జడ్పీ హైస్కూల్ చిలకలమర్రి, అనంతసాగరం మండలం, కె. జ్ఞానేష్, వై హారిక ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. జడ్పీ హైస్కూల్ తోటపల్లి గూడూరు మండలం, సిహెచ్ విజ్ఞాన జోషిక, వో జీషిత తృతీయ బహుమతి గెలుచు కున్నారు. క్విజ్ కంటెంట్, ఆర్‌బిఐ నేషనల్ సెంట ర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకే షన్ బజ్జీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది. జి 20 ఫోరాతో సహా బ్యాంకింగ్, ఆర్థిక రంగం ఆర్థిక వ్యవస్థకు సంబం ధించిన ప్రస్తుత అంశాలపై జిల్లా స్థాయి క్విజ్ నిర్వహిస్తున్నారు. కలెక్టర్ హరి నారాయణన్ ఆదేశాల మేరకు, కెనరా బ్యాంక్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ టి శ్రీకాంత్, ప్రదీప్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి గంగా భవాని, సర్వశిక్ష అభియాన్ అధికారి ఉషారాణి, ఈ క్విజ్ పోటీలను నిర్వహించారు.